విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో రారాజు

- శరవేగంగా విస్తరిస్తున్న గుంటూరు నగరం
- వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాష్ట్రస్థాయిలో ప్రముఖ నగరంగా విస్తరణ

గుంటూరు ఎడ్యుకేషన్: విద్య, వైద్య, వ్యాపార రంగాల్లో గుంటూరు నగరానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. గుంటూరు నగరం గత దశాబ్ద కాలంలో శరవేగంగా విస్తరించింది. రాష్ట్రస్థాయిలో పేరెన్నికగన్న ప్రముఖ విద్యాసంస్థలతో పాటు రాష్ట్రస్థాయిలో ప్రముఖులుగా ఎదిగిన ఎంతోమంది వైద్య నిపుణులు, విద్యావేత్తలు, వ్యాపార, పారిశ్రామిక దిగ్గజాలు గుంటూరు నగరానికి చెందిన వారు ఉన్నారు. విద్యారంగంలో ఆధునిక విద్యాబోధన అందిస్తున్న పాఠశాలలతో పాటు కళాశాలలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. గుంటూరు నగరం అన్ని వైపులా విస్తరించడంలో రియల్టర్ రంగం కీలకపాత్ర పోషిస్తోంది. మహాత్మాగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు చుట్టు పక్కల ప్రాంతాల్లో వందలాది అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలతో కార్యకలాపాలు పుష్కలంగా జరుగుతున్నాయి.

వ్యాపార రంగానికి కేంద్ర బిందువు..

గుంటూరు నగరం వ్యాపార రంగానికి కేంద్ర బిందువుగా ఉంది. నగరంలో 10 లక్షలకు పైగా జనాభా ఉన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలో పట్నంబజారు, లాలాపేట ప్రాంతాలు అనాదిగా వ్యాపారానికి కేంద్రంగా ఉన్నాయి. అదేవిధంగా ఆర్.అగ్రహారంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం వీధి, పట్నంబజారు ప్రాంతాలు జ్యూయలరీ వ్యాపారానికి గుర్తింపు పొందాయి. రాష్ట్రస్థాయిలో ప్రముఖ వస్త్ర దుకాణాలుగా పేరు పొందిన చందనబ్రదర్స్, ఆర్ఎస్ బ్రదర్స్ వంటి దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారంలో పేరు గడించిన వ్యాపారులు ఇక్కడ వ్యాపారాలను నిర్వహిస్తున్నారు. వ్యాపార రంగంలో పేరు గడించిన క్రేన్ గ్రూప్ ఇక్కడే ఉంది. అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గంలో సిటీలుక్ ఉన్న ప్రాంతం కావడంతో ఇక్కడ వ్యాపార రంగం విస్తరిస్తోంది. చెన్నై సిల్క్స్, సౌతిండియన్ షాపింగ్ మాల్, సీఎంఆర్, కాంచీపురం వర మహాలక్ష్మి షోరూమ్స్‌తో పాటు పలు షాపింగ్ మాల్స్ ఇక్కడ ఉన్నాయి. అదే విధంగా కల్యాణ్ జ్యూయలర్స్, లలిత జ్యూయలర్స్, మహ్మద్‌ఖాన్ అండ్ సన్స్ జ్యూయలర్స్, తనిష్క్, జోస్‌ఆలుక్కాస్ వంటి ప్రముఖ ఆభరణాల షోరూమ్స్ ఉన్నాయి. వీటితో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో వ్యాపార సంస్థలు విస్తృతంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.



గుంటూరు నగరంలో అధునాతన సౌకర్యాలతో నిర్మించిన సీతారామ్ గ్రూప్ అపార్ట్‌మెంట్



అత్యాధునిక వసతులతో నిర్మించిన గుంటూరు రైల్వే స్టేషన్



నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే గాంధీపార్కు

విద్య, వైద్య రంగాల్లో గుర్తింపు

విద్యారంగంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన ప్రముఖ విద్యాసంస్థలు గుంటూరు కేంద్రంగా ఉన్నాయి. భాష్యం, మాస్టర్‌మైండ్స్, ఆక్స్‌ఫర్డ్ తదితర విద్యాసంస్థల ప్రధాన కార్యాలయాలు, క్యాంపస్‌లు ఇక్కడ ఉన్నాయి. ఐఐటీ, ఎన్ఐటీలతో పాటు జాతీయస్థాయి వైద్య విద్యాసంస్థల్లో సీట్లు సాధించే లక్ష్యంతో ఉన్న విద్యార్థులకు జేఈఈ అడ్వాన్స్‌డ్, మెయిన్స్, నీట్ శిక్షణలో గుంటూరు నగరం రాష్ట్రస్థాయిలో పేరు గడించింది. అదే విధంగా సీఏ విద్యారంగానికి గుంటూరు చిరునామాగా మారింది. వైద్యరంగంలో పేరెన్నికగన్న గుంటూరు మెడికల్ కళాశాలతో పాటు గుంటూరు నగరానికి తలమానికంగా నిలిచే వైద్యులు ఉన్నారు. గుంటూరు నగరాన్ని ఆనుకున్న ఉన్న ఆటోనగర్‌తో పాటు విజయవాడకు వెళ్లే మార్గంలో ఆటోమొబైల్ రంగం ఏళ్ల తరబడి వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది. ప్రపంచ ప్రఖ్యాతి కార్లు, ఎస్‌యూవీ బ్రాండ్ల షోరూమ్స్ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ప్రముఖ ద్విచక్ర వాహనాల షోరూమ్స్ నగరంలో ఉన్నాయి.